:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో - 28.06.2021 ::

: : రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు = గానం :- శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ : :

**01.** పల్లవి :

దేవదుందుభులతోడ తేటతెల్లమైనాడు ।
సేవించరో ఇదే వీడే సింగార దేవుడు ॥ ॥ దేవదుందుభుల ॥

**02.** చరణం :

బంగారు మేడలలోన పన్నీట మజ్జనమాడి ।
అంగముతడి యొత్తగా నదే దేవుడు ।
ముంగిట పులుకడిగిన ముత్యము వలె నున్నాడు ।
కుంగని రాజసముతో కొండవంటి దేవుడు ॥ ॥ దేవదుందుభుల ॥

**03.** చరణం :

కాంతులు మించిన మాణికపు తోరణము కింద ।
అంతట కప్పురము చాతుకదే దేవుడు ।
పొంతల నమృతమే పోగై నట్టున్నవాడు ।
సంతతము సంపదల సరిలేని దేవుడు ॥ ॥ దేవదుందుభుల ॥

**04.** చరణం :

తట్టుపుణుగు నించుక దండి సొమ్ములెల్లా బెట్టి ।
అట్టె అలమేల్మంగ నరుత గట్టి ।
నెట్టన నమ్మినవారి నిధానమై వున్నవాడు ।
పట్టపు శ్రీ వేంకటాద్రి పతియైన దేవుడు ॥ ॥ దేవదుందుభుల ॥

- - -